
ఊరు: _____

చందాదారుని సంతకం

ప్రొద్దుటూరు మత్స్య కళాకారులసంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్.డి. గిరినాథ్‌ను సర్కిల్ ఇన్స్‌పెక్టరు శ్రీ ఎస్. వెంకటరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

భారతీయ వేలం అమ్మకం

ఆఖరు 2 రోజులు మాత్రమే

జంటనగరాలలోని వారికి ఇది చివరి అవకాశం

అసలు విలువ		ఈ రోజు ఆఫర్
రు. 195/-	రేమండ్స్ గిరనార్ పెరిఫుల్ ప్యాంట్ పీస్	రు. 95.00
రు. 35/-	కలర్ అద్దకపు వస్త్రాలు	రు. 10-00 మీటరు
రు. 48/-	మాధురి సెమి అర్గండి చీర	రు. 24-00
రు. 45/-	100% నైలాన్ పాలిస్టర్ వర్టింగ్	రు. 18-00 మీటరు
రు. 45/-	పెంకటగిరి మస్లిన్ ప్లెయిన్ చీర	రు. 11-00
రు. 65/-	కలకత్తా కోటా ఒక జాయింట్ చీర	రు. 29-00
రు. 95/-	పాలిస్టర్ వాయిల్ ఒక జాయింట్ చీర	రు. 55-00
రు. 125/-	మంచి చైనా పట్టు చీర	రు. 65-00
రు. 190/-	జరీదారీ అద్దకపు పట్టు చీర	రు. 95-00
రు. 225/-	డే & నైట్ పాలిస్టర్ చీర	రు. 125-00
రు. 320/-	ఎగుమతి రకం అద్దకపు చీర	రు. 145-00
రు. 30/-	పిల్లల ఫోటో ప్రింట్ టి-షర్టు	రు. 8-00
రు. 115/-	రాతిమీద ఉతికే మగవారి జీన్స్ ప్యాంటు	రు. 45-00
రు. 85/-	స్త్రీల 2 మక్కల మిడ్డీ	రు. 45-00
రు. 26/-	ఎగుమతి రకం పట్టు దుప్పటి	రు. 12-00
రు. 15/-	బాత్‌రూమింగ్ మిల్లుల అద్దకపు దిండు కవర్	రు. [illegible]

హోటల్ సిద్ధార్థ
ట్రూప్ బజార్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్

హోటల్ [illegible]
లక్డీకాపూల్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. కార్తికమాస. బ. చతుర్దశి: బుధవారం
1985 వ సం. డిశంబరు 11: బుధవారం. బ. చతుర్దశి: వ. 9-57. అమావాస్య తె. 6-24 అనూ: వ. 3-07 వర్జ్యం: రా. 8-05 మొదలు 9-29 వరకు.

1985వ సం. డిశంబరు 12.: గురువారం. శు. పాడ్యమి: రా. 3-01 కృష్ణ: వ. 12-20. వర్జ్యం: సా. 7-28 మొదలు 8-54 వరకు.

ఒదులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. కార్తిక బ. చతుర్దశి: బుధవారం

స్త్రీలకు రిజర్వేషన్

ఉపాధ్యాయ పదవులలో ఆడవారికి ముప్పయిశాతం రిజర్వుచేస్తూ ఉత్తరువులు జారీఅయినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ముద్దుకృష్ణనాయుడు ప్రకటించారు. స్త్రీ జనోద్ధరణపట్ల ఆసక్తి గల వారందరికీ ఈ ప్రకటన ఆశాజనకంగా ఉంటుంది. కనీసం కొన్నివర్గాలలో ఒక తీవ్రమయిన సమస్యగా ఉంటున్న వరకట్నం సమస్యకి పరిష్కారం ఉద్యోగాలు చేసే ఆడవారిసంఖ్య పెరగటమే అని కొందరు అంటారు. ఆర్థిక స్తోమత మెరుగువడినకొద్దీ స్వాతంత్ర్యం కూడా అధికం కాగలదని అందరూ అంగీకరిస్తారు. ఉపాధ్యాయవృత్తి అతి ముఖ్యమయినదికాబట్టి, ఈ వృత్తిలో ఉండేవారి ప్రభావం సమాజంలో అందరిమీదా ఉంటుంది కనుక టీచరులపోస్టులలో ముప్పయి శాతం కేటాయింపుచేస్తే మంచిదని రాష్ట్రప్రభుత్వంవారు అనుకుంటూ ఉండవచ్చు. ప్రస్తుతం దేశంలో ఎన్నోరకాల రిజర్వేషనులు ఉన్నాయి. కులం, అంగవైకల్యం, సైన్యంలో ఉద్యోగం- వీటిమీద ఆధారపడేవి ఉన్నాయి.

జనాభాలో సుమారు సగంఉన్న వనితాలోకంకోసం రిజర్వేషనులు ఏర్పాటుచేసినట్లయితే అవి ఇప్పటికేఉన్న రిజర్వేషనులలో భాగంగా ఉంటాయా? అదనంగా కేటాయింపులు ఉంటే మాత్రం కేటాయింపులశాతం మరీ ఎక్కువఅయిపోగలదు. అహమ్మదాబాదులో రిజర్వేషనులని గట్టిగా వ్యతిరేకించేవారు ఇటీవలే ఒక ముఖ్యమంత్రి పతనానికికారకులుఅయ్యారు. అటువంటివారు మహిళలకి రిజర్వేషనులని కూడా వ్యతిరేకించవచ్చు. వీరుకాక న్యాయస్థానాలద్వారా తమ వ్యతిరేకతని ప్రకటించేవారు ఉంటారు. పాశ్చాత్యదేశాలలోనే మహిళలకి పురుషులతో సమానమయిన ఉద్యోగావకాశాలు కొన్నిలేవని చెప్పబడుతూ ఉంటుంది. భారతదేశం సంగతి చెప్పనే అక్కరలేదు. అన్నిటినీ తమ రాజకీయావసరాలకోసం వాడుకునేవారు ఉంటారు. ఆడవారికి ఉద్యోగాలలో రిజర్వేషనులు ఉండాలనేవారూ, ఉండరాదనేవారూకూడా ప్రభుత్వంవారి కొత్త ఆదేశాన్ని రాజకీయాలలోకి ఈడవరని ఆశించాలి. కొత్త ఆదేశం ఏవిధంగానూ చిక్కులని సృష్టించదనికూడా ఆశించాలి.

ప్రజాస్వామ్యం వెలిస్తే మంచిదే!

పాకిస్తాన్‌లో సైనిక పరిపాలన ఈ నెల 21తో అంతం కాగలదని అక్కడ అధికారంలో ఉన్నవారు అంటున్నారు. ఇదికి శే మహమ్మద్ అలీజిన్నా పుట్టినరోజు. ఏసుక్రీస్తు పుట్టిన రోజుగా కూడా పరిగణింపబడే డిసెంబరు 25అతిముఖ్యమయిన పర్వదినం అయిపోయింది. సైనిక పరిపాలన కింద అమలులోకి వచ్చిన కొన్నివేల నిబంధనలు వగయిరా అప్పటినుంచి రద్దు కాగలవుట. అయితే, సైనిక పరిపాలనకింద అమలులోకి వచ్చిన ఇరవయి అతిముఖ్యమయిన నిబంధనలుమాత్రం అమలులో ఉండగలవుట. ఈ రెండవ వివరణ ఎవరికీ ఆశ్చర్యంకలిగించదు. ఎక్కడోతప్ప నియంతలు తమ అధికారాలని వదులుకుని ప్రజాస్వామ్యానికి వీళ్లు కల్పించరు. అసలు ప్రజాస్వామ్యం అన్న మాటకే ఎన్నోరకాల అర్థాలు చెప్పబడుతూ ఉంటాయి. అన్నిరకాల నియంతలూ తాము జనసామాన్యం శ్రేయస్సుకోసమే పరిపాలిస్తూన్నామని చెప్పుకుంటారు. జనరల్ జియా ఉల్‌హక్ అటువంటివారిలో ఒకరే.

పాకిస్తాన్, భారతదేశం ఇంచుమించు ఒకేసారి స్వతంత్రదేశాలుగా వెలిశాయి. అంతకిముందు వీటికి కనీసం నాలుగువేల సంవత్సరాల "ఉమ్మడి చరిత్ర" ఉండేదని చరిత్రకారులు చెబుతారు. భారతదేశం నాయకులు బ్రిటన్, అమెరికా సంయుక్తరాష్ట్రాలు మొదలయిన వీటి సంప్రదాయాలని స్వీకరిస్తే పాకిస్తాన్ అధికారంలో ఉన్నవారు ఇరాన్, సౌదీఅరేబియావంటి సంప్రదాయాలని స్వీకరించారు. వారిది ఆధునిక దృష్టి అనిపించేలేదు. చమురు లేదా పెట్రోలు సంపద బాగా ఉండటం చేతనే కొన్ని పశ్చిమ ఆసియా దేశాల పలుకుబడి అధికంగా ఉంటోంది. ఈ సంపద తగ్గితే పరిస్థితులు మారవచ్చు, కొన్ని మధ్య ఆసియా రాజ్యాలు సోవియెట్ యూనియన్‌లో కలిసిపోయి ఇంకొక రకం నియంతృత్వ పరిపాలనని అనుభవిస్తున్నాయి. భారతదేశంలో ఒకసారి అత్యవసర పరిస్థితి ఏర్పడి పోయింది. కాని మొత్తంమీద ఇక్కడ పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు సంప్రదాయాలే కొనసాగుతున్నాయి. తక్కిన వాటి సంగతి ఎలాగ ఉన్నప్పటికీ జీవన ప్రమాణాల విషయంలో మాత్రం జపాన్, పాశ్చాత్య దేశాలదే ప్రథమ స్థానంగా ఉంటోంది. నియంతృత్వం సామర్థ్యాన్ని పెంచలేదు. పాకిస్తాన్, బంగ్లాదేష్‌లలో ప్రజాస్వామ్యాలు వెలిస్తే భారతదేశానికి అన్నివిధాలుగానూ మంచిది.

దుర్భిక్షం నివారణకు రాష్ట్రం చర్యలు

అన్నదాత అని పేరుమోసిన ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వైపరీత్యాల వలయంలో చిక్కి శల్యమైపోతూ వుంది. రాష్ట్ర ప్రభుత్వం దీని సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోంది. అలనాడు క్షేత్రానికి, పొరుగానికి, కళలకు, సంస్కృతికి, నాణ్యతకు, నాగరికతకు, సంపదకు, సుసంపన్నతకు మారుపేరైన మనరాష్ట్రం తరచు దుర్భిక్షానికి, తుపాను తాకిడికి గురవుతూ వుంది.

ప్రతి ఏడువరకే, ఈ ఏడు కూడా నైరుతి ఋతుపవనాలు తమగమనాన్ని దాట వేశాయి.

ఆగస్టులో కురిసిన స్వల్ప వర్షం శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణ, ఖమ్మం మరియు అదిలాబాదుజిల్లాలలో ముందు వేసుకొన్న పైర్లకు కొంత నేదనిచ్చింది. సెప్టెంబరు చివరి వారానికి పోచంపాడు మినహా కృష్ణ, గోదావరి, నాగార్జునసాగర్, కర్నూలు-కడప కాల్వల నీటిమట్టం కొంత సయమనిపించింది. వరంగల్, నిజామాబాద్, విశాఖపట్నం, ప్రకాశం, అనంతపురం, కడప, కర్నూలుజిల్లాలలో ఎండిన చెరువులు నిండలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో గల 629 చెరువులలో 579 పూర్తిగా ఎండిపోయి 50 చెరువుల్లో వ్యవసాయానికి అందని నీరు కొంత చేరింది. మెదక్ జిల్లాలో 576 గల చిన్న నీటి వనరులకు 338లో ఏ మాత్రము నీరు అందలేదు. కరీంనగర్, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, రంగారెడ్డి జిల్లాల పరిస్థితి దీనంగా వుంది.

రాష్ట్రంలోని 58 లక్షల హెక్టార్లలో దాదాపు 51 లక్షల హెక్టార్లలో జూన్, జూలై నెలలో వచ్చిన వర్షాన్ని నమ్ముకొని రైతులు నాట్లువేశారు. ఆగస్టు వరకు నమ్మకాన్ని యిచ్చిన పైరు ఆతర్వాత వర్షానికై వేచివేచి ప్రగ్గిపోయాయి. కనీసం నాటిన విత్తనాలకు కూడా రైతులు నోచుకోలేదు.

కుమారు ఐదులక్షల ఎకరాలలో వరి నాటలేదు. తద్వారా 12 లక్షల టన్నుల మామూలు పంట రైతులు పోగొట్టుకున్నారు. దీని విలువ రు. 333 కోట్లు. మెట్ట సాగుచేసే ఏడు లక్షల హెక్టార్లు బీటలు వారి నీడుగా మిగిలింది. పంట పెట్టలేదు. ఇందువల్ల నష్టం 53 కోట్ల రూపాయలు. పంట పెట్టక ఈ ఏడు భూములు నీడుగా ఉన్నందున కల్గిన నష్టం 386కోట్లకు మించింది. వర్షాధారంవల్ల పెట్టిన పంట చేతికిరాక, అసలుపంటే పెట్టక బాటిలిన మొత్తం నష్టం భారీగా 860 కోట్ల రూపాయలు.

గత సంవత్సరం వలె ఈ ఏడు తగినంత వర్షం రానందున మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడింది. భూమిలో నీటిమట్టం తగ్గింది. మనుషులకు, పశువులకు నీరు దొరక్క దుర్భర పరిస్థితి ఏర్పడింది. అనంతపురం, మహబూబ్‌నగర్, కడపజిల్లాలలోనూ ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లోను పశుగ్రాసం కొరత వల్ల రైతులు ఆందోళనకు గురైనారు.

ఈ పరిస్థితిని అధిగమించేందుకు, అన్నార్తులను ఆదుకొనేందుకు ప్రభుత్వం దళగా 20 కోట్ల రూపాయల సహాయానికై ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కేంద్రాన్ని అర్థించారు.

19-9-85న రాష్ట్రప్రభుత్వం, సీనియర్ అధికారులను ఆయా జిల్లాలకు, దుర్భిక్షంవల్ల ఏర్పడినపరిస్థితిని అంచనా వేసేందుకు పంపింది. వారి నివేదికలు అందాయి. 437మండలాలలో దుర్భిక్షం విలయ తాండవం చేస్తోందని, ఆహారం, గ్రాసం, నీరు వ్యవసాయ కూలీలకు పనికొరత ఏర్పడిందని, సెప్టెంబరు నాటికే ప్రజలు ఉత్తర ప్రదేశాలకు వలస పోతున్నారని, అత్యవసరంగా రు. 462 కోట్లు ఆర్థికసహాయం అవసరమని కేంద్రాన్ని కోరడం జరిగింది.

అక్టోబరు మొదటి పక్షంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు పీడనము వల్ల, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షము బాగా కురిసింది. అప్పటికే కాందోవం పట్టిన అరిక పంటలకు యిదిమాత్రం ఉపకరించలేదు. ఇంతకుముందే ఎండలకు తమిలిపోయిన పంటల జాడకూడా ఎక్కడా కనిపించలేదు. కాకపోతే మంచినీటి ఎద్దడి కొంతవరకు నివారించబడింది. ఆగస్టు 17 నుండి సెప్టెంబరు దాటి దాదాపు అక్టోబరు వరకు వర్షాభావం నెలకొని వుంది. వర్షంకై చేచి, తుపాను నైరుతి ఋతుపవనాల ప్రభావం దాటిపోయిన సెప్టెంబరు నెల తర్వాత రాష్ట్రంలోని మరో 247 మండలాలు దుర్భిక్ష పీడితమని శేల్చబడింది. ఈ మండలాల ప్రజలకు, పశువులకు కొంత ఉపశమనం కల్గించేందుకు రు. 146 కోట్లు అవసరమని కేంద్రానికి రెండవ విజ్ఞాపన, వివరాలతో పంపడం జరిగింది. ఈ పరిస్థితి ఎప్పటికప్పుడు గమనించిన రాష్ట్రప్రభుత్వం అక్టోబరు నెలలో వచ్చిన వర్షపు జల్లులను వృథా పోనీయకుండా వాడుకొనేందుకు, కాయధాన్యాలు, నూనె విత్తనాలు, జొన్నలు, పశువులకు గడ్డి పెంచమని ప్రోత్సహించింది. సన్నకారు, మధ్యతరహా రైతులకు కొంత ఉపశమనం కలిగేందుకు రాష్ట్రప్రభుత్వం రు. 385 లక్షలు విడుదల చేసింది.

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందం, గ్రామీణాభివృద్ధి కేంద్ర అదనపు కార్యదర్శి శ్రీ జె. సి. మెహ్రా ఆధ్వర్యంలో సెప్టెంబరు 25-28తేదీలలో రాష్ట్రంలోని అనేక జిల్లాలు పర్యటించింది. అదనపు సమాచారాన్ని కోరగా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సెప్టెంబరు 30న అందజేసింది. అయినా యింతవరకు కేంద్రంనుండి ఏమియు అందలేదు. ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా చేపట్టే సహాయక చర్యలకై యిచ్చే మొత్తాన్ని కేంద్రం 85-86 నుండి పాలుకు రు. 24.50 కోట్లకు పెంచింది. ఇందులో సగం కేంద్రం భరిస్తుంది. తక్కిన సగం రాష్ట్ర బడ్జెటులో పొందుపరచడం జరుగుతుంది. తదనుగుణంగా రాష్ట్రబడ్జెటులో 85-86కు రు. 12.25 కోట్లు కేటాయించబడింది. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్ష సహాయక చర్యలు ఏప్రిల్ నుండి జూన్ వరకు చేపట్టేందుకు కేంద్రం వివిధ పద్దులక్రింద రు. 30.80 కోట్ల అప్పుకుమాత్రమే గరిష్టపరిమితి విధించింది. ఇందులో ప్రణాళికేతర గ్రాంటు రు. 2.60 కోట్లు-ప్రణాళిక పిట్టాలోని రు. 28.20 కోట్లు కలవు. ఈ విషయంప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మొత్తాలను విడుదలచేస్తూ, పన్నకారు, మధ్యతరహా రైతుల కిచ్చినరుణాలను మాఫీ చేసేందుకు అదనంగా రు. 2.20 కోట్లు విడుదలచేసింది.

ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితిని అవగాహన చేసుకొని, అందనా వేస్తున్న రాష్ట్రప్రభుత్వం యాదృచ్ఛికంగా సెప్టెంబరు, అక్టోబరు నెలలకుతరయాడుచేసిన వ్యవసాయోత్పత్తి పథకానికై రు. 3.85 కోట్లు విడుదల చేసింది. మంచినీటి ఎద్దడి నివారించేందుకు, పశుగ్రాసపు కొరత తీర్చేందుకు రు. 5.25 కోట్లు విడుదలచేసింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్రప్రభుత్వం మొత్తం రు. 42.10 కోట్లు అప్పు చేయడం జరిగింది. సహాయకచర్యలు చేపట్టామని, వ్యవసాయ కూలీలకు భృతి కలిగిందనని పేలకు పేలు అభ్యర్థనలు అందాయి. సాధారణ ప్రణాళికలో వున్న కార్యక్రమాలను పల్లెలలో రైతుకూలీలకు భృతికల్పించేందుకు సహాయక చర్యలుగా తని కొమ్మని జిల్లా కలెక్టర్లకు ఆదేశాల్ను జారీచేయడం జరిగింది.

—డి. ఎస్. కృష్ణమూర్తి

లేఖలు

మిస్టర్ సొల్యూషన్‌గా రాజీవ్

అయ్యా, పంజాబ్‌లో ఎన్నికలు జరిపించి బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని నిరూపించిన రాజీవ్ ఇప్పుడు అస్సాంలో ఎన్నికలు (126 అసెంబ్లీ స్థానాలకు, 14 లోక్‌సభ స్థానాలకు) డిసెంబరు 16న అని ప్రకటించడంతో రాజీవ్‌ని "మిస్టర్ సొల్యూషన్"గా చెప్పవచ్చు. 38వ స్వతంత్రదిన కానుకగా ఆగస్టు 15న అస్సాం ఉద్యమకారులకు, కేంద్రానికి ఒప్పందం కుదిరింది. ఆ స్సాం ముఖ్యమంత్రి హితేశ్వర సైకియా అవధర్మ ప్రభుత్వం నడపవలసి వచ్చింది. ఈ ఎన్నికలు ప్రకటించడంతో అక్కడి ప్రభుత్వం కూలి కొత్తప్రభుత్వం ఏర్పడుతుంది. ఈ ఎన్నికలు ప్రకటించడంతో దేశాన్ని పీడిస్తున్న అతి ముఖ్యమయిన సమస్య పరిష్కారమైంది.

ఎమ్. మహమ్మద్ ఇసాక్, మెయిన్ బజార్, కొత్తచెరువు. (అనంతపురం).

విజ్ఞప్తి

అయ్యా, త్వరలో ఉత్తరాంధ్రలో స్వాతంత్ర్య సమరం, సమరయోధుల చరిత్ర ప్రచురింపబడుతుంది.

1919వ సం॥ నుండి 1947 వ సం॥ వరకు ఆనాడు ఉత్తరాంధ్రలో జరిగిన స్వాతంత్ర్య సమరం వివరాలు తగు ఆధారములతో నా చిరునామాకు అందజేసిన వారికి గ్రంథాపిక్కరణ సమయంలో తగురీతిని గౌరవించిరు. రు. 1116-లు నగదు బహుమతి అందజేస్తాను.

ఆర్. వెంకటరావు, శ్రీవాణీనిలయం
2-2/9-36 ఇలీస్‌పురం వీధి,
శ్రీకాకుళం-532001

ఇంటర్ వ్యూ

అయ్యా, విశాఖ జిల్లాపరిషత్ అధ్యక్షునితో ఇంటర్వ్యూ దాలా దాగుంది. అలాగే ప్రతి జిల్లాకలెక్టర్‌తోను, జిల్లా ప్రణాళిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న మంత్రితోను జిల్లా పరిపాలనలో గల బాగోగులను, ఇంకా సమర్థవంతంగా పరిపాలించగలగడానికి వారు ఎదుర్కొనుచున్న సమస్యలను గురించి ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని ఏర్పరచాలి. తద్వారా ప్రజలకు చేరువకావడానికి సమర్థవంతంగా, నీతి, నిజాయితీగా సేవ చేయడానికి అవకాశ మేర్పడుతుంది.

అహమదుల్‌హక్, తదితర సిటిజన్స్ ఫోరం సభ్యులు, అవనిగడ్డ, దివి (కృష్ణా).

శోచనీయం

అయ్యా, భారత జట్టు రోర్మన్స్ కప్ సాధించడంలో విఫలమయిందని తెలిసి చాలా బాధ కలిగింది. కాని రెండు ఇన్నింగ్స్‌లలో అసమాన ప్రజ్ఞ కనపరిచిన మన ధారవి "గ్రాడ్‌మన్" శ్రీ సునిల్ మనోహర్ గవాస్కర్‌గారికి అభినందనలు. ఆయన (63.76) అత్యధిక పరుగులు చేసినప్పటికి "మాన్ ఆఫ్ ది మ్యాచ్" ఇవ్వకపోవటం శోచనీయం.

పింగం దత్తాత్రేయమూర్తి మిత్రులు, లాయదుపేట, ఒంగోలు - 523002.

రోడ్డా? పంటకళ్ళమా?

అయ్యా! రైతాంగము వరి చేలలో పంటకళ్ళము లేర్పాటు చేసికొనుట వ్యయ ప్రయాసయని తలచి పబ్లిక్ రోడ్‌ను పంటకళ్ళముగా వాడుకొనుట ప్రారంభించిరి. దీనివలన ప్రయాణీకులు మిక్కిలి ఇబ్బందులపాలగు చున్నారు. మార్టేరు నుండి వీరవాసరము వరకుగల రోడ్. "రోడ్డా-పంటకళ్ళమా" అని అనుమానము కలుగుచున్నది.

మల్లంపల్లి అమరేశ్వర ప్రసాద్,
16, విద్యుత్‌నగర్, కాకినాడ.

దినఫలం

11-12-1985 బుధవారం శక సం. 1907 - మార్గశీర్షం -20

అలవాటుగా చేసే పనులందు ఆటంకాలు రానున్నవి. అడుగడుగునా ఇలాగేనా! అని అనుమానపడతారు. ఆరోగ్యాభివృద్ధి చాలామందికి చెప్పదగిన సమయం.

మీ ఆలోచనల ప్రకారం అన్నింటా జరుగుచుంది. పోయిన చోటున అన్నివిధాల మేలే. అభిమానుల ఆదరణ సంతోషం ధనాదాయమున్నది.

మాటకు గౌరవమున్నది. పదగౌరవం చేకూరుతుంది. ప్రతిభ రాణించే అవకాశాలు లభిస్తాయి. కళల ద్వారా ధనాదాయం కొందరకున్నది.

ఏదో చికాకుదలేదని బాధపడుతారు. ఏమైతేనేం? మీ వ్యాపారం అతిశయం, సంఘగౌరవాన్నిలు కాగలుగుట చెప్పదగిన అంశం.

గ్రహించండి, లాటరీలో కొందరకు గెలుపున్నది. విద్యారంగంలో కొందరకు పెంపు చేకూరుతుంది. సూక్ష్మనాంశాలు గ్రహించగలరు.

ధనవంతులు, ధార్మికులు, బంధుమిత్రుల సహాచర్యం లభిస్తుంది. స్నేహం కలసివస్తుంది. వ్యాపారంగంలో మంచి పేరు తెచ్చికొంటారు. డబ్బు సమయానికి అందుతుంది.

స్థితియందు కొంత పెంపు. పాడిపంటలందు అభివృద్ధి. ఆశించినంతకన్న అధికాదాయం, అభిమానుల వలన మేలు చాలామందికి చేకూరుతుంది.

ఎంత కృషిచేస్తేఅంతమంచిది. చిక్కినఅవకాశాల పద్వినియోగం చేసికొనటం అలవాటు చేసికోవాలి. ఉత్తరాల మూలంగా అనేక వివరాలు గ్రహిస్తారు.

ఏ పనిచేసినా, ఏ వ్యవహారం చేసినా లేక ఏ వ్యాపారం సాగించినా, కడకు వ్యవసాయం చేసినా, చిత్తశుద్ధి, కృషి అవసరం, కొందరకు ఆరోగ్యలోపం.

అలాయిలా తిరుగుచూ వృథాకాలక్షేపం, ఇటీవల అలవాటైనది. ఏమంత మేలు? ఎంతో రావలసినది ఉన్నది. అప్పు అయినా వచ్చును. పనులు చేసికోండి.

రాజకీయాలందు తలమునకలు అయినవారికి దినమంతా ఆతురంగమే. విరుద్ధాహమే. రావలసిన డబ్బు కూడ అందదు.

మీ చిత్తశుద్ధిని పందేహించే వాడున్నాడు. మీరహస్యాలు గ్రహించాలని కృషి చేసే వాడున్నాడు. లాభదేవీలందు జాగ్రత్త అవసరం.

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



డేరీ సీరియల్

జీవన విపంచి

కె. తేయూరమ్మ

(గత సంచిక తరువాయి)

22

ఎందుకో సుభద్ర కన్నులలో తడి ఊరింది. "అన్నాళ్ళు తమ కుటీరకదలలో శేలింది!" నిరి సంపద పాడి పంట అన్నీ అనుభవించింది. నాన్నమ్మ గారాబంలో మకుటంలేని మహారాణిలా పెరిగింది ఇంట్లో. "కాని ఇప్పుడో?" ఒక్కసారి ఇంట్లోవాళ్ళందరు గుర్తుకొచ్చి దుఃఖం ముందుకొచ్చింది. ఇప్పుడు వాళ్ళందరి దృష్టిలో తను అల్పిపోయింది. సాంప్రదాయాలకీ కట్టుబాట్లకీ మధ్య నలిగిపోతున్న వాళ్ళు తనని మనసా వాచా అలుచుకోలేరు. తన మాటెత్తితేనే మైలపడిపోతామనే విష్టాగరిష్టులు వాళ్ళు. గోపి హరిజనుడు. అన్నిట్లనుకువచ్చిన తను అదమాదమూరాలు. "దావ కృష్ణశాస్త్రి ఎలావున్నాడో?" కృష్ణశాస్త్రి జ్ఞాపకాలు ఒక్కసారి ఆమె అంతరంగాన్ని కలచివేసినై.

"ఎంత మంచివాడు దావ!" చిన్నప్పటినుంచి తనమీద ఆశలు పెనవేసుకున్నా, తన మార్గానికి సూత్రం అడ్డురాలేదు. సహృదయత సంస్కారం రంగరించుకున్న మహామనీషి కృష్ణశాస్త్రి. "ఈ జీవితాలు ఎందుకిలా తాటాకూ రయ్యాయో?"

ప్రేమే పెన్నిధిగా నమ్ముకొచ్చిన సుభద్ర, ఇతరులగురించి ఆలోచించడం అవివేకం అనుకొని. తన ఆలోచనలను గోపివైపు మళ్ళింది. ఏదో ఉపశాంతిని పొందింది క్షణకాలం.

9

నాలుగురోజులు గడిచాయి. ఈ నాలుగురోజులు కృష్ణశాస్త్రి అన్యమనస్కంగానే గడిపాడు. అతన్ని గురించి విమల పరిపరివిధాల ఊహించసాగింది. రెండు మూడుసార్లు అతన్ని పలకరించబోయి, అతని చిరాకుమనుతూని మౌనం వహించింది. "ఈయన ఎందుకిలాగయ్యాడు?" అనుకుంది ఒకటిరెండుసార్లు.

కృష్ణశాస్త్రి పగల్లో రోగుల్ని చూస్తూ కాలం గడిపి, రాత్రి భోజనం చెయ్యగానే తన గదిలోకెళ్ళి తలుపులు దిగింపుకుంటున్నాడు. అనుక్షణం అతనికి జాగరూకతనిని గురించి బెంగే. దేవాలయంలాంటి ఆ ఇల్లు మబ్బు నిర్వ్రమణంలో ఎలా మారింది?

ఆ రోజు పంచమి. చుక్కలమధ్య గుడ్డిగా వెలుగుతున్నాడు చంద్రుడు. బాల్కనీలో నవారు మంచంమీద పడుకుని ఆలోచిస్తున్నాడు కృష్ణశాస్త్రి. విమల గాజుగ్లాసులో వేడిపాలు తీసుకువచ్చి అందించింది. గ్లాసందుకుని గడగడతాగి మళ్ళా అందించాడు కృష్ణశాస్త్రి.

విమల మౌనంగా కిందకి వెళ్ళిపోయింది.

కృష్ణశాస్త్రి చుక్కలను లెక్కిస్తున్నాడు. అతనిచుట్టూ ఆలోచనలు కందిరీగల్లా ముసుడికుంటున్నాయి. ఒక్కక్షణం అతని ఎదుటుగా 'మబ్బు' ఒలబడినట్లయ్యింది. "దావా!" "మధురమైన ఆ పిలుపునిని ఎన్నాళ్ళయ్యింది?" "మబ్బు ఇప్పుడు తమవాళ్ళందరి దృష్టిలోను మర్దటించినట్లే చెక్కా?" "సాంఘిక శృంఖలాలను త్రెంచుకుని ఎంత స్వేచ్ఛగా వెళ్ళిపోంది మబ్బు?" అంత మెత్తటి పిల్లకి అలాటి తెగింపు ఎలా వచ్చిందో?"

అతనికి ఒక్క సంగతి గుర్తొచ్చింది. గుండె జడుపెక్కింది. నేత్రాలు అశ్రువులను వర్షించాయి. "అవాడు ఏం జరిగింది?..... అలా ఏటిఒడ్డుకి పికాడు వెళ్ళాడు. అక్కడ దృశ్యం.....గట్టిగా అరచి ఆపాలనుకున్నాడు. కాని తన నోరు ఎందుకలా మూతపడింది?"

ఏటి ఒడ్డున అమ్మమ్మ తాతయ్య, అత్తయ్యా మామయ్య ఇద్దరు ముగ్గురు బ్రాహ్మణులు ఉన్నారు. "అక్కడ జరుగుతున్నదేమిటి?" అమ్మమ్మ మబ్బుకి ఘటశ్రాద్ధం పెట్టిస్తోంది. మామయ్య కర్నీటితోనే ఆ పని నిర్వర్తిస్తున్నాడు. అత్తయ్య నోటికి గుడ్డ అడ్డంపెట్టుకుని విలపిస్తున్నది.

"ఆ పరిస్థితిలో తనుమాత్రం ఏం చెయ్యగలదు?" హృదయగతంగా ఏడ్చాడు తను. మబ్బు ఎక్కడో పజీవంగానే వుంది. కాని ఆమెకి పిండాలు పెయ్యడం జరుగుతోంది.

దారంగా అడుగులువేస్తూ నడిచాడు కృష్ణశాస్త్రి ఇంటివైపుగా. ఆ సంఘటన తలుచుకుని ఎన్నాళ్ళో బాధపడ్డాడు తను.

"ఇప్పుడేమిటి జరిగింది?" మబ్బు వెళ్ళిపోయిన వీధారం అందరి ఎదల్లోను అంతర్లీనంగా వుండనే వుంది. "అత్తయ్య గర్భందాల్చింది!" "ఇరవై ఏళ్ళ తరువాత మళ్ళీ ఆ ఇంట్లో ఓ పసిపాప!" ఈ సంఘటనకి అత్తయ్య మామయ్య ఎలా పీలయినా అమ్మమ్మ మాత్రం అనందంగా వున్నది "అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడైన శ్రీ అఖిలాండేశ్వరస్వామి దయ ఇన్నాళ్ళకి మా మీద కలిగింది!" "ఈ ఇంట్లో ఒక్క మగసంతానం కలిగి వంశం నిలబడితే చాలు!" అంటున్నది. "ఏమిటో ఈ విచిత్రం!" "వృద్ధనవాళ్ళ జీవితాల్ని సక్రమంగా నడిపిద్దడం కాదు! "కాని పుట్టబోయేవాళ్ళకోసం తపన!"

ఓ రోజు భద్రమ్మగారు కబురుపెడితే వెళ్ళాడు కృష్ణశాస్త్రి.

"ఒరే కృష్ణుడూ అత్తయ్యకి బలమైన మందులూ అవీ ఇవ్వు!" రోజూ ఓసారి వచ్చి చూస్తూ వుండు!" మళ్ళా వీళ్ళే మేనమరిది పుడుతున్నాడు. ఆమె మోహంలో కాంతిదేవి తళుక్కుమంది.

"ఏమిటో ఈమె మన స్తత్వం" చిన్నగా నవ్వుకున్నాడు కృష్ణశాస్త్రి.

దుర్గ ఇదివరకటిలా కృష్ణశాస్త్రి ఎదుటికి రావడంలేదు. "ఏమిటో ఈ ఆడవాళ్ళ మన స్తత్వం?" ప్రతిదీ తమకేదో అవమానంగా భావిస్తారు ఈకాలంలో అత్తయ్య ఈరువాళ్ళు ఇంకా పెళ్ళిళ్ళే చేసుకోవడంలేదు. బాల్య వివాహాల వల్ల ముప్పైఏళ్ళకే శ్రీ అమ్మమ్మ అయిపూచుంటుంది. "దానికో తనో పెద్ద అరిందాని అనుకుంటుంది ప్రతీ క్షణం!"

రోజూ వెళ్ళి వస్తున్నాడు తాతయ్యగారింటికి కృష్ణశాస్త్రి.

విమలకి తదుపరి సంగతి తెలిసింది భద్రమ్మగారిద్వారా. "ఇందులో విచిత్రం ఏముంది!" అనుకుంది చిన్నగా నవ్వుకుంటూ.

దుర్గకి నెలలు నిండుతున్నాయి. ఒంటికి నీడువట్టి మిలమిల మెదస్తున్నది దుర్గ. కృష్ణశాస్త్రికి మాత్రం ఎందుకో బెంగగానే వుంది. "అత్తయ్య కాన్పు సుకరం అవుతుందా?" తను ఒకటి రెండుసార్లు కెస్ట్ చేశాడు. తండ్రివవ్వ పరిగ్గా వున్నట్టు కనుపించలేదు. "ఈ విషయం చెప్తే అందరూ భయపడతారు!" అందుచేత అన్నాడు: "అమ్మమ్మా అత్తయ్యని కాన్పుకి పట్నం తీసుకెళ్ళి దావుంటుందేమో?" అక్కడ అన్ని సదుపాయాలు వుంటాయి!" పైగా లేడీ డాక్టర్లు వుంటారు. ఈ ఊళ్ళో పరిణామైన మంత్రసానికూడా లేదే?" అన్నాడు.

"ఈమాత్రందానికి పట్నం ఎందుకురా కిష్టుడూ!" మబ్బు పుట్టినప్పుడే ఇక్కడ పుడుదుపోతాము!" అప్పుడు మీ అత్తయ్య వయస్సెంతనుకున్నావు!" పదహారేళ్ళు." అంటూ చిన్నగా నవ్వాడు భద్రమ్మగాడు.

"నిజమే అమ్మమ్మా! కాని అత్తయ్యకి కాన్పు చాలా రోజుల తదుపరి వచ్చిందిగా!" అన్నాడు.

"ఈ ఊర్లో పర్వమ్మని మించిన మంత్రసాని ఎవరూలేరు!" "అందరికి పుడుళ్ళు అదే చేస్తోంది!" "పైగా మబ్బు దాని చేతిమీదే పుట్టింది!" అని అతి కుటువుగా సమాధానం చెప్పాడు భద్రమ్మగాడు.

నవ్వుగా విట్టూర్చాడు కృష్ణశాస్త్రి.

అతని మస్తిష్కం పనిచెయ్యడం మానివేసింది.

తదుపరి సంధ్యలు నాగరికతలు అంటూ పట్నాల కెగబడుతున్నా కొన్ని కొన్ని విషయాలలో మాత్రం తమ మూర్ఖపు పట్టుదలని విడిచిపెట్టడు ఈ అగ్రహారీకులు. "ఇక ఎన్ని చెప్పినా వినడు అమ్మమ్మ" అనుకుంటూ ఇంటికి బయలుదేరాడు కృష్ణశాస్త్రి.

దార్లో ఇద్దరు ముగ్గురు కనపడి "డాక్టరుబాబూ నమస్కారం!" అన్న

నా సమస్య...

నిరుద్యోగులకు పెన్షన్

ఇది నా సమస్యేకాదు అందరి సమస్య కూడా. నేడు మనదేశములో దారిద్ర్యానికి ప్రధమ కారణం నిరుద్యోగ సమస్య. ఎంతమందినాయకులుమారినా మారీనిని అరికట్టలేకపోతున్నారు. దీనివలన నేడు అనేకకుటుంబాలు తిండి లేక అవస్థపడుచున్నవి యువజనులు నిరాశకు లోనయి వక్రమార్గాలకు పాల్పడుతున్నారు.

కొందరు అస్తులున్నా ఉద్యోగాలు చేయుటకు ముందుకు వస్తున్నారు. అసలు ఆస్తులున్నవారికి ఉద్యోగాలు పూర్తిగా ఐవ్వకూడదు. అలాగే పలుకుబడి ఉన్నవాడు పలుకుబడి సహాయోగించి, డబ్బున్నవాడు లంచాలిచ్చి ఉద్యోగాలు పొందగలుగుతున్నారు.

మనదేశంలో కొన్ని రాష్ట్రాలలో మాత్రమే నిరుద్యోగపెన్షన్ యిస్తున్నారు. కాని ఆ విధానం మన రాష్ట్రానికి లేదు. అలాగే అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టి, ఆ పెన్షన్‌ను ధనవంతులకియ్యక నిరుపేద యువజనులకు యిత్తవలసిందిగా కోరుతున్నాను.

ప్రాథమిక స్థాయిలో వృత్తివిద్య ప్రవేశపెట్టాలి. పై అంశాలను ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

—ఆర్. తిరుమలరావు
(పెక్కలి)

సెకండరీ గ్రేడ్ ఎన్‌ట్రెన్స్

ఇది నా ఒక్కదాని సమస్య కాదు. బాగా చదివే ప్రతి విద్యార్థికి ఎదురయ్యే సమస్య. ఇటీవల జరిగిన సెకండరీగ్రేడ్ ఎన్‌ట్రెన్స్ పరీక్షకు జిల్లాకేంద్రాన్ని సెంటర్‌గా ఇచ్చారు. ఒక విద్యార్థి అక్కడకు వెళ్ళి పరీక్ష వ్రాసి రావాలంటే చాలా ఖర్చు అవుతుంది. సామాన్య మానవులు అటువంటివి తట్టుకోలేక పోవచ్చును. ఇంత కష్టపడి పరీక్షకు హాజరు అయితే అక్కడ అందరూ కంబైన్‌గా వ్రాయడం, ఎగ్జామినర్స్ ఏమీ పట్టించుకోకపోవడము జరుగుతుంది. అటువంటప్పుడు విద్యార్థుల మానసిక శక్తిని అంచనావేయడం చాలా కష్టమవుతుంది. బాగా చదివే విద్యార్థులకు ఇబ్బంది అవుతుంది. నిజానికి బాగా వ్రాసే విద్యార్థికి తక్కువ మార్కులు వచ్చి తీరవమ్మడిగా వ్రాసే విద్యార్థులకు ఎక్కువ మార్కులు వస్తే, నిజానికి బాగా వ్రాసే విద్యార్థులకు నీరుగారు పరిక్షదా! చదువుమీద ఆసక్తి నశిస్తుంది.

కనుక ప్రభుత్వమువారు ఏదైనా ప్రవేశపరీక్ష పెట్టేముందు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం చాలా అవసరము. ఒక విద్యార్థి చదువు పూర్తిచేసి, జాబ్ సంపాదించాలంటే ఎంత కష్టపడవలసి వస్తుందో ప్రభుత్వమువారు అర్థంచేసుకుని ఎటువంటి అవకతవకలు లేకుండా పరీక్షలు జరిపితే సమర్థవంతులయినవారు ఉద్యోగాలలోకివచ్చే అవకాశము ఉంది.

—చింతా పద్మావతి
రాజమండ్రి

భగవాన్ సత్యసాయి జన్మదిన వేడుకలు

1985 నవంబరు 23న భగవాన్ సత్యసాయిబాబా జన్మదినవేడుకలు వైభవముగా పుట్టపర్తి ప్రశాంతి నిలయములోని "హిల్‌వ్యూ స్టేడియంలో" కనుల విందుగా జరిగాయి. జన్మదిన సందర్భముగా శ్రీ భగవాన్ సత్యసాయిబాబా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను దుష్టశిక్షణ, శిష్ట రక్షణకోసం పుట్టవర్తిలో అవతరించానని, తాను శ్రీనాథుడనని, లోకనాథుడునని, అన్నారు. ప్రేమ, ఐక్యత, తన బోధనల సారాంశమని శ్రీ బాబా అన్నారు. తన హృదయం వెన్నలాంటిదని, వేదితగిలితే కరుగునని, అదేరీతిలో భక్తులు నన్ను కొలుస్తే కరిగి వారి హృదయాలలో అంటుకొని పోతానని అన్నారు.

ఐదు రెట్లటి అశ్వాలు నడిపిస్తున్న బెండిరథంపై బాబా కూర్చుని, భక్తులకు దర్శనము ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ప్రజలు, భక్తులు వారి సంప్రదాయ దుస్తులు తొడిగి, మేళ, తాళాలతో, బాబాకు స్వాగతం పలికారు.

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా తన 60 వ జన్మదినమునాడు భక్తులకు ఒక రహస్యాన్ని వెల్లడించారు. స్వామి సంస్థలు నిర్వహించుటకు నిధులు ఎక్కడ వని భక్తులకు అనుమానము కలగవచ్చు. వాటి రహస్యాన్ని వెల్లడించుచున్నానని "హిల్‌వ్యూ స్టేడియంలో" క్రిక్కిరిసిన భక్తులతో బాబా ఇలా అన్నారు. స్వామి సేవా సంస్థలకు నిధులు మేము సంకల్పిస్తామని వాటిలో భాగముగా కాలేజీలు కట్టుటకు నవనగర్ రాజమాత, ప్రియమారీ పాఠశాల నిర్వహణకు ఐటీ ప్రధాని, ఉన్నత విద్యాసంస్థలకు అమెరికాకుండి శ్రీ ఖుజాని, హాస్టలు నిర్వహణకు మిస్ కాకవ్ సహాయపడినారు.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా నిర్వహించిన నాలుగవ ప్రపంచ సత్యసాయి సమావేశాలకు ప్రశాంతి నిలయములో నవంబరు 14 నుండి 24 వరకు జరిగినాయి. నవంబరు 17 నుండి 24వరకు ప్రశాంతి నిలయంలో భక్తులకు ప్రతిరోజు ఉచిత భోజన సౌకర్యాలు కలిగించారు. ఈ ఉచిత భోజన సౌకర్యము గురించి కొడైకెనాల్‌లో బాబాకు, భాస్కరరావు, రాజాడు కావ్య ఆనంద వచ్చి ప్రపంచ సాయిభక్తులకు ఉచిత భోజన సౌకర్యము కలిగిస్తాము కమరు ఆశీర్వదించాలని బాబాను కోరారు. బాబా చిరునవ్వుతో ఇది సాధ్యపడేయే పనేనా అని అన్నారు. వారు స్వామీజీ కనికరించితే ఎంతటి కష్టకార్యమైనా తృటిలో చేయించుకొనిపోతామని వారు కోరగా బాబా ఉచిత భోజన సౌకర్యము కల్పించుటకు ఒప్పుకొన్నారు. శ్రీ బాబా ఈ విషయాన్ని భక్తులకు వివరించుతూ, పంజాబ్‌నుండి గోధుమలు, రవ్వ, మద్రాసునుండి ఇతర త్రా సామగ్రి, తూర్పు, పశ్చిమగోదావరి, నెల్లూరు, కృష్ణా జిల్లాలనుండియేగాక ఇతర రాష్ట్ర భక్తులుకూడ సహకరించారని బాబా అన్నారు.

శ్రీ భగవాన్ సత్యసాయిబాబా నమ్మినవారికి కష్టాలు వైతొలగిపోవునని స్వామిని నమ్మినవారికి సకలసంపదలు కలుగునని భక్తుల నమ్మకము. ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చిన భక్తుడొక్క పత్రిక విలేఖరి ఇంటర్వ్యూ చేయగ తన కుమారునికి పార్శ్వవాయువుతో కాళ్ళు చచ్చుపడి పోయాయని. బాబాదర్శనముతో తిరిగిపొందవచ్చునని భక్తుడు తెలుగు 5 సం॥ క్రితం ఇక్కడికివచ్చి బాబాదర్శనం, ఆశీర్వాదం, ప్రసాదం, గైకొనివెళ్ళి బాబునికి ఇచ్చితినని అప్పటి నుండి బాబుని ఆరోగ్యము మెరుగైందని 11 సం॥ బాబుడు "విజిల్"ను చూపిస్తూ ఆభక్తుడు బాబా మహాత్మ్యాన్ని తెలిపాడు.

భగవాన్ సత్యసాయి తనబాల్యము నందు శ్రీమతి కరణం కుప్పమ్మ ఇంటిలో గడిపారు. అమెరికా 60 గృహాలుగల శ్రీమతి కరణం కుప్పమ్మ కాలసిని బాబా ప్రారంభోత్సవము చేసి భక్తులకు ఇచ్చారు. 60 పాడిగోవులను దానం చేశారు. ఇవి కోయంబత్తూరు జిల్లాలోని కంగీయంనుండి తెచ్చి దానంజేశారు. 6వేల గ్రామాలను దత్తతతీసుకొని వారికి అన్నిసౌకర్యములు సాయి సంస్థల కల్పించుచున్నవి. ఉచితముగా వస్త్రాలు కూడ దానం చేశారు.

ఎందరో విజ్ఞానవంతులు, మేధావులు, సైంటిస్టులు బాబా దర్శనముకొరకు వచ్చారు. దిన్నగ్రామమైన పుట్టపర్తిలో ఇంతంత వేడుకలు జరగడం దివ్యమహత్మ్యమేనని చెప్పవచ్చు.

- డాక్టర్ ఎ. జయచంద్ర

బొంబాయిలో శ్రీ కోనకు ఘనసన్మానం

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావును, వారి సతీమణి శ్రీమతి పద్మావతీరావును డిసెంబర్ ఒకటవ తేదీన బొంబాయి ప్రాంతీయ పద్మశాలి మహాసభవారు బొంబాయి కామ్‌గర్ క్రీడాభవనంలో ఘనంగా సన్మానించారు.

మహారాష్ట్ర మంత్రి డాక్టర్ రామ మనోహర్ త్రిపాఠీ ప్రముఖ చుట్టముగా వుండిరి.

బొంబాయిలోని తెలుగు వారి పిల్లల కోసం తెలుగు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయించడానికి ప్రయత్నించ గలనని గవర్నర్ శ్రీ కోన గారు హామీ యిచ్చారు.

శ్రీ కోన రైతు వర్గము నుంచి ముందుకు వచ్చిన నాయకుడు అని శ్రీ త్రిపాఠీ పేర్కొన్నారు. తెలుగు పాఠశాల కోసం ప్రభుత్వం స్థలాన్ని ఉపలబ్ధముచేసి యిస్తుననని శ్రీ త్రిపాఠి బాగ్దానము చేశారు.

బొంబాయి దూరదర్శనంలో తెలుగు చిత్రం చూపించడంకోసం కేంద్రమంత్రి శ్రీ గాడ్గిల్‌గారికి సిఫారసుచేయ గలమని హామీ కూడా యిచ్చారు. శ్రీయుతులు కాళా సాహెబ్ తోరాల్, లింగన్నపూజారీ దశరథ్ మదుకుంటరామాలు మాట్లాడారు.

గవర్నర్ శ్రీ కోన ప్రభాకరరావు తెలుగు పాఠశాలలోని పరీక్షలలో నైపుణ్యము సంపాదించిన విద్యార్థులకు బహుమతులు యిచ్చారు. శ్రీ టి. తిన్నయ్య. శ్రీ కోనకు సన్మానపత్రం బహూకరించారు.

తెలుగువారికిచెందిన వివిధ సంస్థలు శ్రీ కోనను పూలమాలలతో శ్రీ కోన గారిని ఘనంగా సన్మానించారు.

—మాస్టర్ రచ్చా భూమేశ్వర్

ఐ.రా.స. వల్ల సత్ఫలితాలు

ప్రముఖ అంతర్జాతీయన్యాయ శాస్త్రవేత్త ప్రొ॥ బి. ఎస్. మూర్తి 1921లో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మూడు దశాబ్దాలపాటు న్యాయ శాస్త్రాధ్యాపకుగా పనిచేసి రిటైర్ అయ్యారు.

ప్రొ॥ మూర్తి అంతర్జాతీయ న్యాయ శాస్త్రంపై ప్రపంచంలో జరిగిన అనేక మహాసభలో వివిధ దేశాలలో పాల్గొని ప్రసంగాలు చేయడం, పరిశోధనా పత్రాలు సమర్పించడం జేశారు.

గత 40 సంవత్సరాలుగా ఐక్యరాజ్య సమితి కార్యకలాపాలపై అధ్యయనం జేశారు.

ఐక్యరాజ్యసమితి స్థాపించిన ఈ 40 సంవత్సరాలలోనూ తిరిగి ప్రపంచయుద్ధం కాలేదంటే దానికి ఐక్యరాజ్య సమితి ప్రభావమే అనక తప్పదు అని ప్రొ॥ బి ఎస్. మూర్తి అన్నారు. "సమితికి చట్టపరమయిన అధికారాలు లేకపోయినా అంతర్జాతీయ స్థాయిలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం ద్వారా అంతర్జాతీయ శాంతి భద్రతలని పరిరక్షించడంలోనూ బాలావరకూ కృతకృత్యురాలు అయిందని భావిస్తున్నాను" అని ప్రొ॥ మూర్తి అన్నారు.

"ప్రపంచ అగ్రరాజ్యాలు తమ అగ్రస్థానాన్ని, అధిపత్యాన్ని పదిలపరుచుకోవడానికి అంగీకరించకపోయినా, వెనుకపడివున్న దేశాలు అభివృద్ధికి ఆర్థికంగానూ సాంకేతికంగానూ సహాయపడాలనే భావాన్ని అగ్రరాజ్యాలలో కలిగించి, అందుకు అగ్రరాజ్యాల్ని ఆదుకుంటం చేయడంలో ఐక్యరాజ్యసమితి ప్రభావం ఎంతగానో వుంది" అని ప్రొ॥ మూర్తి అన్నారు.

ఎస్తున్న ప్రపంచ తీరుని వివరిస్తూ, ప్రొ॥ మూర్తి ఇలా అన్నారు. "వలస పరిపాలననుంచి అనేక దేశాలు విముక్తి చెందడంవలన అగ్రరాజ్యాల రాజకీయ ఆధిక్యత తగ్గుతూ వచ్చింది. కనుక ఆర్థికపరమైన శాస్త్ర, సాంకేతికపరమైన ఆధిక్యత, నిల్పుకోవడానికి ప్రపంచంలో అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నాయి.

ఈ పరిస్థితి కొనసాగితే అభివృద్ధి చెందుతున్న దేశాలు వెనుకపడే వుండిపోవడం, అభివృద్ధి చెందిన దేశాల పాలిట్యం ప్రపంచంలో అలానే కొనసాగడం జరుగుతుంది" నిరాయుధీకరణ గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు.

"అగ్రరాజ్యాల నివయంలో మూర్తి నిరాయుధీకరణ ఇప్పుడుకాని, ఎప్పుడు కాని జరుగుతుందని నేను అనుకోను, అగ్రస్థానంలో ఉన్నవారు అడుగు స్థానంలోకి కాని, అందరితో సమానస్థానానికి కాని రావడానికి ఏ అగ్రదేశం అంగీకరించదు. మూర్తి నిరాయుధీకరణ జరిగితే ఏ దేశానికి అగ్రస్థానం వుండదు. హానికారకాయుధాలు లేనిపక్షంలో ఎక్కువ జనాభా

శ్రీ బి. యస్. మూర్తి

కలిగిన దేశాలకి ఈ అగ్రస్థానం లభ్యం కావచ్చు. కనుక మూర్తి నిరాయుధీకరణకి నేటి అగ్రరాజ్యాలు ఏవీ అంగీకరించవు.

ప్రపంచ నిరాయుధీకరణ, ప్రపంచ ప్రభుత్వంవంటి ప్రపంచ చరిత్రని మార్చివేసే ప్రతిపాదనల గురించి ఐక్యరాజ్యసమితి ప్రస్తుతానికి ఏమీ చేయలేకపోయినా, ప్రపంచశాంతి, భద్రతల పరిరక్షణలోనూ, ప్రాథమిక మానవహక్కుల విషయంలోనూ ఐక్యరాజ్యసమితి గణనీయమయిన సేవ చేసిందని, భవిష్యత్ కాలంలో మరికొన్ని సత్ఫలితాల్ని సాధించగలదని, పసం అశించవచ్చు అన్నారు.

- ఆంధ్రపత్రిక
విశాఖపట్నం ప్రతినిధి

మాయమైన పెసల లారీ విజయవాడలో లభ్యం

ఖమ్మం, డిసెంబరు 10: ఇక్కడి వర్తకులకు చెందిన సుమారు 50 వేల విలువ కల్గి ఇటీవల మాయమైన పెసల లారీని పోలీసులు బుధవారం విజయవాడలో పట్టుకొన్నారు. దానికి సంబంధం కలిగివున్నారనే అరోపణపై మరో నల్గురు వ్యక్తులను నిర్బంధంలోనికి తీసుకొన్నారు.

నెలరోజుల క్రితం స్థానిక వ్యాపారి శ్రీ తిరం హనుమంతరావు 121 బస్తాల పెసలు కలకత్తాకు ఒక లారీ ద్వారా ఎగుమతిచేసారు. ముందుగానే తయారు చేసికొన్న పథకం ప్రకారం లారీ డ్రైవర్ పి. దుర్గారావు తన మిత్రుల సహకారంతో విజయవాడ సమీప చప్పదంట్ల గ్రామంలో సరుకు దింపి బారం తర్వాత విజయవాడలోని అంబికా దాల్ మిల్‌కు అమ్మారని తెలుస్తోంది. దీనికి సంబంధించి మిల్లు యజమాని వద్ద 10 వేలు అడ్వాన్స్‌గా తీసుకొన్నట్లు, మరి మిగతా మొత్తం 15 రోజుల తర్వాత తీసుకొనేటట్లు నిర్ణయం గైకొన్నారని, సదరు లారీ నెంబరు మార్చి ఈ వ్యవహారమంతా నడిపారని పోలీసులు తెలిపారు.

అరెస్టు అయినవారిలో దుర్గారావు, జలంధర్, రవికుమార్, రాములు ఉన్నారు

పట్టణ సర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ శ్రీహరి పర్యవేక్షణలో ఎస్. ఐ, శ్రీ మూడ్‌నాగారి దర్యాప్తు చేస్తున్నారు. (క)

బొల్లాపల్లిలో బాలలకు వ్యాధి నిరోధక మందు

వినుకొండ, డిసెంబరు 10: ఇక్కడి స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా వ్యవసాయాభివృద్ధి శాఖవారు గత నెలలో బొల్లాపల్లి గ్రామంలో పంటిబిడ్డలకు వ్యాధి నిరోధక మందు వేయడం కార్యక్రమం రీజినల్ మేనేజరు శ్రీ వి.వి.రావు ఇచే ప్రారంభింపచబడింది. మొత్తం 185మంది పిల్లలకు మందువేయడం జరిగింది. ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీలకు ధనుర్వాతం రాకుండాఉండే డెట్‌వాక్ ఇంజక్షన్లు, బలం రావడానికి విటమిన్లు కలిగిన బిళ్ళలు టానిక్కులు అందజేశారు ఈ పథకం క్రింద మరల మూడు నెలలు లోగడ మందు వేయించుకున్న బిడ్డలకు తిరిగి రెండవ కోర్సుగా మందు వేయడం జరుగుతుందని బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ ప్రసన్నకుమార్ తెలియజేశారు. (క)

అత్తిలి హరిజనపేటలో శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ

అత్తిలి, డిసెంబరు10: స్థానిక పెద హరిజనపేటలో స్వర్గీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విగ్రహాన్ని మాజీ మంత్రి పశ్చిమ గోదావరి జిల్లా ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అడ్డాల స్వామినాయుడు అధ్యక్షత వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బండి చిన మల్లారావు పూలమాలలు వేశారు. ఇందిరాగాంధీ విగ్రహకర్త శ్రీ శ్రీనివాదరత్న శిల్పివుదయార్‌ను శ్రీ కొత్తపల్లి ధర్మారావు సన్మానించారు. సభలో పాలకోడేరు మండల అధ్యక్షులు శ్రీ ప్రహ్లాదరాజు మాట్లాడుతూ ఈ హరిజన కాలనీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయ్యడానికి ఇందుకూరి రామకృష్ణంరాజు సమితి ద్వారా ప్రయత్నించాలని కోరారు.

న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఉరుటూరి అనంతరామమూర్తి, శ్రీ కొత్తపల్లి ధర్మారావు, మండల అధ్యక్షుడు శ్రీ స్వామినాయుడు, శ్రీ కె. ఎస్. మూర్తి తదితరులు ప్రసంగించారు.

టైలీమ్ యువజనసంఘ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తొలుత సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. విట్టోరాజు స్వాగతం చెప్పగా. కార్యదర్శి శ్రీ జామానియేలు వందనసమర్పణ గావించాడు. (క)

మాయమైన పెసల లారీ విజయవాడలో లభ్యం

"సర్దార్ ధర్మన్న"లో కృష్ణంరాజు, రజని

"అడవివీరుడు" ఫైటింగ్స్

కర్ణాటకలో విజయాన్ని సాధించిన టార్జాన్ చిత్రం "అడవివీరుడు" తెలుగులో ఉషామూవీస్ పతాకంపై నిర్మాత కె. అశోక్‌కుమార్ నిర్మించారు. టార్జాన్‌గా కన్నడ ప్రభాకర్, యాక్షన్ మాస్టర్ రామకృష్ణ హెగ్డే యీ చిత్రంలో రెండు విభిన్న పాత్రలను పోషించగా సెక్సీ క్వీన్ అనూరాధ యీ చిత్రంలో అడవి రాణిగా కనిపిస్తుంది.

"భయంకరమైన మృగాలతో, శరీరం గగుర్పొడిచే విధంగా ఫైటింగ్ సన్నివేశాలు యీ చిత్రంలో వుంటాయి. మైసూరు అడవుల్లో 3 లక్షల బడ్జెట్‌తో యీ చిత్రానికి "మనిషి కపాలం" అనే పేరుతో ఓ సెట్‌వేసి అక్కడ ప్రభాకర్, హెగ్డేలతో ఫైట్స్ చిత్రీకరించాము" అని అన్నారు నిర్మాత కె. అశోక్‌కుమార్.

'సర్దార్ ధర్మన్న'గా కృష్ణంరాజు

కృష్ణంరాజు "సర్దార్ ధర్మన్న"గా నటిస్తున్న కొయిప్రభ ప్రొడక్షన్స్ చిత్రం యిప్పటికి రెండు షెడ్యూల్స్ పూర్తి అయింది. మూడవ షెడ్యూలు యిటీవల ప్రారంభమైంది. ఈ చిత్రంలో కృష్ణంరాజు, మోహన్‌బాబు, విష్ణువర్ధన్, కోట నాయకులు. జయసుధ, రాధిక, రజని, నాయికలు. గిరిబాబు, ప్రభాకరరెడ్డి రమణమూర్తి, దేవదాస్, వేలు, అనూరాధ ముఖ్య నటవర్గం.

ఉషశ్రీ కథ...సమర్పణలో రూపు దిద్దుకుంటున్న యీ చిత్రానికి మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. వేటూరి, రాజన్-నాగేంద్ర, పత్తిబాబు, కె. రామలింగేశ్వరరావు, కె. నాగేశ్వరరావు, అప్పారావు. ఇ.పి. రెడ్డి సాంకేతికవర్గం. నిర్వహణ- కె. నరశింహారావు; నిర్మాతలు- యలమందిలి సాయిబాబు, పి. జి. ప్రభాకరరెడ్డి. దర్శకత్వం- బి. దాస్కర రావు.

—జి గన్

సినిమా వార్తలు

అత్తిలి హరిజనపేటలో శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ

పీలేరు ఆంధ్రాబ్యాంకు ఖాతాదార్ల సమావేశం

పీలేరు, డిసెంబరు 10: రాష్ట్రంలో కొత్తగా 150 ఆంధ్రాబ్యాంక్ శాఖలు ఏర్పాటుచేసే యోచన ఉందని ఆ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎం.వెంకటరత్నం ఇక్కడి ఆంధ్రాబ్యాంక్ శాఖలో జరిపిన ఖాతాదారుల సమావేశములో పేర్కొన్నారు.

రొంపిచెర్ల గ్రామములో ఒక బ్యాంక్ శాఖను ఏర్పాటుచేయాలని. ఓవర్‌డ్రాఫ్ట్ పద్ధతిని మళ్ళీ ప్రవేశపెట్టాలని, గ్రామాంగారంపై ఇస్తున్న ఋణాన్ని రు.100 నుంచి రు. 150కి పెంచాలని ఖాతాదారులు విన్నవించారు.

ఈ కార్యక్రమములో నెల్లూరు రీజనల్ మేనేజర్ శ్రీహరి పాల్గొన్నారు.

తొలుత బ్యాంకు మేనేజరు శ్రీ ఎల్. యస్.బాలకృష్ణ స్వాగతం పలికారు. (క)

ఆంధ్రపత్రిక పాఠకులకు చక్కటి అవకాశం!

కళ్యాణివేదిక
ఉచిత సమాచారం

టీచరుగా ఉద్యోగం చేస్తూ, నెలకు 1050రూపాలు జీతంతీసుకొని, 33 సం॥రాల వయసు 5-2 పొడుగు, అందంగా ఉన్న ఆర్య వైశ్య యువతికి అదే కులానికి చెందిన 30 సంవత్సరాల లోపు వయసు కలిగి, ప్రభుత్వోద్యోగం చేస్తూ అందంగా ఉన్న వరుడు కావాలి. స్వగోత్రం మిథునకుల, జాతకం, ఫోటో వివరాలతో సంప్రదించండి. బాక్స్ నెం. 2207, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

వెయ్యిరూపాయలకు మించినజీతంతో స్థిరమైన ఉద్యోగం గల సంప్రదాయ కుటుంబానికి చెందిన వైదిక లేదా నియోగి బ్రాహ్మణ వరుడు కావాలి. వధువు వయసు 32 ఏళ్ళు. బి. కాం. భారద్వాజ గోత్రం. మంచి రాయ, స్టైనేటు కంపెనీలో ఉద్యోగం. ఎత్తు 5 అడుగులు. బాక్స్ నెం. 2208. ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

ఎత్తు 5.7½ఎడుపుదాయ, కోలముఖము, 21సం॥ల వయస్సు, ఇంటర్ చదువుచున్న ఆర్య వైశ్య గౌరవ కుటుంబమునకు చెందిన యువతికి, అదే కులమునకుచెందిసాంప్రదాయకకుటుంబము నుండి కట్నముకోరని ఆదర్శవంతమైన యువకుడు కావలెను. స్వగోత్రం మాషాంతకుల, మేనమామగోత్రం శ్రీకుల బాక్స్ నెం. 2209, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

"కొప్పుల వెలమ కులమునకు చెంది అస్తి కలిగిన స్టేటు గవర్నమెంటులో గెజిటెడ్ ఆఫీసరుగా పనిచేయుచున్న ఎమ్. ఎడ్. సి.: బి. యల్, 6 అడుగుల ఎత్తు, 29 సం॥ వయస్సు కలిగిన వధువికి అందమైన పోస్టుగ్రాడ్యుయేటు వధువు కావలెను. 22-27 సం॥ ఉండి తగు ఎత్తుకలిగి ఉద్యోగము చేయుటకు ఇష్టపడాలి. లెక్చరర్‌గా పేస్తున్నవారికి ప్రాధాన్యము ఇవ్వబడుతుంది. బాక్స్ నెం. 2210, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

తెలుగు, సంస్కృతము మరియు ఇంగ్లీషు భాషలలో విద్యావంతుడు, స్వతంత్ర జీవనముచేయు 39 సంవత్సరముల వయస్సు- 5-"4" ఎత్తు కలిగి, సనాతన బ్రహ్మర్షి గోత్రజుడైన, అందమైన విశ్వబ్రాహ్మణ యువకునకు అన్ని విధముల తగిన సుమారు 30 సంవత్సరముల వయస్సుకల విశ్వబ్రాహ్మణ వధువు కావలెను. జాతకము, ఫోటోలతో బాక్స్‌నెం. 2211, ఆంధ్రపత్రిక, విజయవాడ-3కి వ్రాయండి.

చిన్న వ్యాపారి. 33 సం॥ (167 సెం. మీ) ఎవరు లేని ఇంటర్. విద్యావంతుడివిన రెడ్డికి అందమైన, అవగాహనగల వధువు కావలెను. ఫిబ్రవరిలో వివాహము చేయదలచిన పోషకులు ఫోటో వివరములు వ్రాయండిబాక్సునెం 2213, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

విద్య: 10 వ తరగతి ఫెయిల్, వయస్సు - 23 సం॥. కులం - గౌడ అదే కులంనకు చెందిన వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. గౌడ కులమునకు చెందిన అందమైన యువతి కావలెను. వరుడు నెలకు 300 రూ. గవర్నమెంటు జాబ్ చేస్తున్నారు. బాక్స్ నెం. 2214, ఆంధ్రపత్రిక. విజయవాడ.

* * *

వయస్సు 21 సం॥ ఎత్తు 5½-6½ బామనరాయ మాటలు రావు తెలివిగలిగిన వాడు. స్థిరాస్తిసుమారుదాడువా. 2 లక్షలు. కట్నప్రసక్తిలేదు. వైశ్యులుస్వగోత్రము మాషాంతకుల, మేనమామ గోత్రము : పుష్పాల. వైశ్యకులము అమ్మాయి కావలయును. బాక్సు నెం, 2215, ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

18 సం.ల వయస్సు. 10 తరగతి చదరువదివిన అనంతకులయువతికి వడుడు కావలెను. మేనమామ గోత్రం బలిశెట్ల. బాక్స్ నెం. 2116. ఆంధ్రపత్రిక, విజయవాడ.

* * *

వధువు వయసు 24 సం ల. సెకండ్‌పారం. టైలరింగ్ చేయగలదు. ఎత్తు 5 అ. దామనభాయ, తండ్రిలేడు ద్వితీయవివాహము అయినను. కట్నకానుకలు అశించని, కులమతప్రసక్తిలేనివరుడు కావలెను బాక్సునెం. 2217, ఆంధ్రపత్రిక. విజయవాడ.

ఉత్తరకోస్తా ఆర్యవైశ్య యువజన సంఘ సభ

విశాఖపట్నం, డిసెంబరు 10: ఆర్య వైశ్య యువజన సంఘంవారి వాసవీ భవన్‌లో ఉత్తర కోస్తా జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం సంఘ అధ్యక్షులు కూరపాటి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

ముఖ్య అతిథిగా శ్రీ పింగళి లక్ష్మీకాంత శ్రేష్ఠి (సమాఖ్య కార్యదర్శి, వైశ్య ప్రబోధిని ఎడిటర్), దానశీల శ్రీ వంకాయల రామస్వామి గుప్త పాల్గొన్నారు.

తొలుత శ్రీ గోగుల రాజారావు విఘ్నేశ్వర ప్రార్థనలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది తదుపరి వివిధ జిల్లా శాఖాకాలు అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు, విశాఖపట్నం ఆర్య వైశ్య యువజన సంఘ కార్యదర్శి శ్రీ పద్మిలిశెట్టి వరహాలశెట్టి అందరి విజ్ఞప్తులను విని, చెప్పిన సమస్యలను త్వరలో పరిష్కారం చేయగలనని హామీ యిచ్చారు.

శ్రీ గోగుల రాజారావు, ఆంధ్ర విశ్వవిద్యాలయ వైశ్య అసోసియేన్ అధ్యక్షులు శ్రీ మెడతాటి మదుసూదనరావు ప్రసంగించారు.

శ్రీ వాసవి మహిళల అధ్యక్షురాలు శ్రీమతి పాలూరి శేషమాంబ, తదితరుల మంగళహారతితో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

జ్యోతిష్య శాస్త్రవేత్త సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

కత్తిరించవలెను

జనన తేది, సమయం
జనన ప్రదేశం
జనన కాలం

దశా శేషం సం. నె. రో.

రాశి | అంశ

ప్రశ్న :
.....
.....
.....

పేరు.....
ఊరు.....

ఉత్తరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

5 వ సర్గ

సుమాలినో ఏ భార్యాసీత్ పూర్ణచంద్ర నిభాననా
నామ్నా కేతుమతీనామ ప్రాణేభ్యోపి గరీయసీ 37

రెండవవాడైన సుమాలికి భార్య కేతుమతి. ఆమె మోము అచ్చంగా నిండు జాబిలిమామ. ఆ రామ సుమాలికి ప్రాణాలకన్నా ప్రియురాలుగా ఉంటూంది.

సుమాలీ జనయామాస యదపత్యం నిశాచరః
కేతుమత్యాం మహారాజ ! తన్నిబోధాన పూర్వశః 38

ప్రహస్తో కంపనశ్చైవ వికటః కాలకాముకః
ధూమ్రాక్షశ్చైవ దండశ్చ సుపార్శ్వశ్చ మహాబలః 39

సంహ్రాదిః ప్రమసశ్చైవ భాసకర్ణశ్చ రాక్షసః
రాకా పుష్పోత్కటా చైవ కైకసీచ సుదుర్మదా 40

సుంభీనసీ చ ఇత్యేతే సుమాలేః ప్రసవాః స్మృతాః

సుమాలికి ఆమెయందు కలిగిన సంతతి వరుసగా చెప్తాను వినుం- ప్రహస్తుడు, అకంపనుడు, వికటుడు, కాలకాముకుడు, ధూమ్రాక్షుడు, దండుడు, సుపార్శ్వుడు, సంహ్రాది, ప్రమసుడు, భాసకర్ణుడు. - అనేవాడు కొడుకులు. రాక, పుష్పోత్కటుడు, కైకసి, సుంభీనసి - అనేవారు కూతుళ్ళు.

(సశేషం)



ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ ఢాకాలో పాకిస్తాన్ నియంత జనరల్ జియాన్ను కలిసికొన్న దృశ్యం

కలపతో సంబంధం లేకపోతే వ్యాస్ ఇల్లెందు ఎందుకు వెళ్లారు?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 10:

కలప కుంభకోణం కేసులో రిటైర్డ్ స్థాయి ఫారెస్ట్ ఉద్యోగులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం అందులో ప్రధాన అనుమానితుడైన విజయవాడ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె.ఎస్. వ్యాస్‌ను ఇంటరోగేషన్ అధికారులు ఎందుకు సస్పెండు చేయలేదని రాష్ట్ర ఫారెస్టు లేబర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. కనకరత్నం నేడు ప్రశ్నించారు.

పై అధికారులు ఎటువంటి అక్రమ ఆదేశాలు ఇచ్చినా పాటించవలసిన పద్ధతి ప్రస్తుత యాంత్రాంగంలో ఉన్నందువల్ల ఈ కేసు పరిదర్శంగా సస్పెండ్ చేసిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని అయన కోరికడులతో అన్నారు.

ఈ మేరకు లేబర్ల సంఘం తరపున అటవీ శాఖ మంత్రికి ఒక మెమొరాండం సమర్పించామని అయన చెప్పారు సస్పెన్షన్ అనేది శిక్ష కాదని మంత్రి అన్నారని అయితే అటువంటప్పుడు శ్రీ వ్యాస్‌ను ఇతర అధికారులను కూడా సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు. శ్రీ కనకరత్నం ఇల్లెందును సందర్శించి కుంభకోణం గురించి విచారణ కూడా జరిపారు.

ఈ కుంభకోణంలో వ్యాస్‌కు సంబంధం ఉందనే విషయం అయన ప్రస్తావిస్తూ కలపను వేలం పాడడానికి ఒక నెల ముందుగా అక్టోబర్ 7 న శేషేసన శ్రీ కె.ఎస్. వ్యాస్ పోలీసు వాహనంలో ఇల్లెందును సందర్శించి డిపోలో కలపను తనిఖీ చేశారని అయన వెల్లడించారు. వ్యాస్‌తోపాటు వచ్చిన మరికొందరు అధికారులు ఆ రాత్రి ఫారెస్టు గెస్టు హౌస్‌లో గడిపారని చెప్పారు.

సస్పెండ్ అయిన అటవీ అధికారి శ్రీ చంద్ర మనోహరం, శ్రీ కె. ఎస్ వ్యాస్ స్నేహితులని, చంద్ర మనోహరం వ్యాస్ కోసం 2 పాయింట్ 5 క్యూబిక్ మీటర్ల కలపను ఇల్లెందు డిపోకు సరఫరా చేయమని, కొత్తగూడెం డివిజన్‌కు చెందిన మాజీక్షేత్రపరం రేంజ అధికారి శ్రీ పి. వాయు నందనరావును ఆదేశించారని అయన తెలిపారు.

అయితే వాయునందనరావు మొదట ఈ అక్రమ ఆదేశాలను పాటించడానికి నిరాకరించగా డివిజనల్ ఫారెస్టు అధికారి కొత్తగూడెం వచ్చి వాయునందనరావుకు తిరిగి ఆ విషయం గుర్తు చేశారని గరి సంబంధం కామారంలో చేకు మొక్కలు నాటడానికి సంబంధించిన అవకతవకలకు గాను అతని జీతంలో 24వేలరూపాయలను వసూలు చేసుకోమన్నట్లు బెదిరించారని కూడా అయన వివరించారు.

అప్పుడు అక్కడే ఉన్న కాజీపేటపల్లి రేంజ అధికారి శ్రీ రహీం శోక్యం చేసుకొని డివిజనల్ ఫారెస్టు అధికారిగా శ్రీ సుధీర్‌కుమార్ పని చేసినప్పుడు మొక్కల నాటు జరిగినందువల్ల అడిమీ పరిధిలోకి రాదని డి.ఎఫ్.ఓతో వాదించారని కూడా అయన చెప్పారు.

ఈ సంఘటనవల్ల అక్రమ పద్ధతిలో తాను కలపను సరఫరా చేయకపోతే 24వేలరూపాయలు వసూలు చేస్తారని వాయునందనరావు భయపడ్డారని అయన చెప్పారు. 24వేల రూపాయలు తాను చెల్లించలేకపోవడమే కాక సమస్యను పరిష్కరించాలని పైఅధికారులకు అప్పీలు చేసుకున్నా ఫలితం రాకపోవచ్చునని భావించినట్లు అయన చెప్పారు.

(2 వ పేజీ చూడుడు)

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సిబ్బంది దర్నా

హైదరాబాద్ డిసెంబరు 10:

మండలస్థాయిలో వంటాయితీ, రెవిన్యూ శాఖల విలీనం చేసి మండల రెవిన్యూ అధికారి స్థానంలో బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారులకు వియమించాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకంగా రెవిన్యూ సిబ్బంది రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నేడు ధర్నా జరిపారు.

ఈ ధర్నాలో వాలుగన తరగతి ఉద్యోగుల నుంచి మొదలుకొని తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నట్లు ఆంధ్ర, తెలంగాణా రెవిన్యూ ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం తెలిపింది.

జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, తహసీల్ ఆఫీసుల్లో, నగరాలలోని భూమిశిస్తు కమిషనర్ కార్యాలయాల ముందు జరిగిన ధర్నాల్లో రెవిన్యూ యంత్రాంగం పనిపూర్తిగా స్తంభించిపోయిందని ఒక ప్రకటనలో సంఘం పేర్కొంది.

భూమిశిస్తు కమిషనర్ కార్యాలయం ముందు హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా శిబిరాలకు తెలంగాణా ఎన్.జి.వోల సంఘం నాయకుడు శ్రీ వి.స్వామినాథన్ ప్రారంభోత్సవం చేశారు.

కమిషనర్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయంలోని సహాయ కార్యదర్శులు తమ శిబిరాలకు వచ్చి ధర్నా కార్యక్రమానికి తమ మద్దతును ప్రకటించారని వివరించారు.

రంగారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటైన విరాటికి ఆంధ్రా ఎన్.జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీ రాజీ విశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు.

ఈ ధర్నా శిబిరాల సందర్భంగా అందోళన కార్యక్రమంలో రెండవ భాగంగా ఈనెల 18 వ తేదీన పాదయాత్ర సెలవు పెట్టాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తన ప్రతిపాదనను విరమించుకోనేదాకా ఆందోళన అగదని, వాలుగతరగతి ఉద్యోగులనుంచి మొదలుకొని తహసీల్దార్లు, డిప్యూటీకలెక్టర్లు ఇందులో పాలుపంచుకుంటున్నారని అధ్యక్షుడు శ్రీ ఎ. రాములు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుగుణ భూషణరావు తెలిపారు.

కేంద్ర సహాయం: ఎన్. టి. ఆర్. దిగ్భ్రాంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 10

రాష్ట్రంలో కరువు పనులకోసంగా ప్రధాన మంత్రిని అయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బహుళా రాష్ట్ర వార్షిక ప్రణాళికా క్రింద 32.29 కోట్లు సహాయం తక్కువపెట్టడంతో రాష్ట్రం మొత్తాన్ని కరువు ముఖ్యమంత్రి శ్రీ రామారావు అతివర్ణించినట్లుగా ఇవ్వాలనే వారు.

కేంద్రం ఇంత తక్కువ మొత్తాన్ని రూ. 32.29 కోట్ల మొత్తాన్ని కేంద్ర ఇవ్వడంపట్ల ముఖ్యమంత్రి అశ్చర్యాన్ని ప్రభుత్వం నిరంతరంగా నిర్లక్ష్యం చేస్తుందని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు కొనసాగుతూ ఉండవచ్చునని ముఖ్యమంత్రి తీవ్రతరమ, పక్షాన్ని కేంద్రం పూర్తిగా అన్నాడు.

అవగాహన చేసుకోలేక పోయిందని వర్తమాన సంవత్సరంలో 1985 శ్రీ రామారావు మంగళవారం ఇక్కడఏప్రిల్ 1 నుండి కరువు పనుల క్రింద ఒక పథకం ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం చేసిన సహాయం దాదాపు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఏర్పడినరూ. 13 కోట్లు (రు. 30.60 కోట్లు + కరువు అప్పరప్పడు తీవ్రంగా వచ్చే 32.29 కోట్లు).

కరువులో ఒకటని ప్రధాన మంత్రికి వివరించిన లేఖలో ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అతికొద్ది కరువు సహాయాన్ని పెంచేం కరువు సహాయ పనులకు రాష్ట్రానికి అందుకు తోడ్పడం చేసుకొని వాడలోవున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆదుకోవలసిన రాష్ట్రంలో కరువు పనులకోసంగా ప్రధాన మంత్రిని అయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బహుళా రాష్ట్ర వార్షిక ప్రణాళికా క్రింద 32.29 కోట్లు సహాయం తక్కువపెట్టడంతో రాష్ట్రం మొత్తాన్ని కరువు ముఖ్యమంత్రి శ్రీ రామారావు అతివర్ణించినట్లుగా ఇవ్వాలనే వారు.

ఈ మేరకు రేంజర్ల సంఘం తరపున అటవీ శాఖ మంత్రికి ఒక మెమొరాండం సమర్పించామని అయన చెప్పారు పస్పెన్షన్ అనేది శిక్ష కాదని మంత్రి అన్నారని అయితే అటువంటప్పుడు శ్రీ వ్యాస్‌ను ఇతర అధికారులను కూడా సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు. శ్రీ కనకరత్నం ఇల్లెందును సందర్శించి కుంభకోణం గురించి విచారణ కూడా జరిపారు.

ఈ కుంభకోణంలో వ్యాస్‌కు సంబంధం ఉందనే విషయం అయన ప్రస్తావిస్తూ కలపను వేలం పాడడానికి ఒక నెల ముందుగా అక్టోబర్ 7 వ తేదీన శ్రీ కె.ఎస్. వ్యాస్ పోలీసు వాహనంలో ఇల్లెందును సందర్శించి డిపోలో కలపను తనిఖీ చేశారని అయన వెల్లడించారు. వ్యాస్‌తోపాటు వచ్చిన మరికొందరు అధికారులు ఆ రాత్రి ఫారెస్టు గెస్టు హౌస్‌లో గడిపారని చెప్పారు.

సస్పెండ్ అయిన అటవీ అధికారి శ్రీ చంద్ర మనోహరం, శ్రీ కె. ఎస్ వ్యాస్ స్నేహితులని, చంద్ర మనోహరం వ్యాస్ కోసం 2 పాయింట్ 5 క్యూబిక్ మీటర్ల కలపను ఇల్లెందు డిపోకు సరఫరా చేయమని, కొత్తగూడెం డివిజన్‌కు చెందిన మాజీక్షేత్రపరం రేంజ అధికారి శ్రీ పి. వాయు నందనరావును ఆదేశించారని అయన తెలిపారు.

అయితే వాయునందనరావు మొదట ఈ అక్రమ ఆదేశాలను పాటించడానికి నిరాకరించగా డివిజనల్ ఫారెస్టు అధికారి కొత్తగూడెం వచ్చి వాయునందనరావుకు తిరిగి ఆ విషయం గుర్తు చేశారని గరి సంబంధం కామారంలో చేకు మొక్కలు నాటడానికి సంబంధించిన అవకతవకలకు గాను అతని జీతంలో 24వేలరూపాయలను వసూలు చేసుకోమన్నట్లు బెదిరించారని కూడా అయన వివరించారు.

అప్పుడు అక్కడే ఉన్న కాజీపేటపల్లి రేంజ అధికారి శ్రీ రహీం శోక్యం చేసుకొని డివిజనల్ ఫారెస్టు అధికారిగా శ్రీ సుధీర్‌కుమార్ పని చేసినప్పుడు మొక్కల నాటు జరిగినందువల్ల అడిమీ పరిధిలోకి రాదని డి.ఎఫ్.ఓతో వాదించారని కూడా అయన చెప్పారు.

ఈ సంఘటనవల్ల అక్రమ పద్ధతిలో తాను కలపను సరఫరా చేయకపోతే 24వేలరూపాయలు వసూలు చేస్తారని వాయునందనరావు భయపడ్డారని అయన చెప్పారు. 24వేల రూపాయలు తాను చెల్లించలేకపోవడమే కాక సమస్యను పరిష్కరించాలని పైఅధికారులకు అప్పీలు చేసుకున్నా ఫలితం రాకపోవచ్చునని భావించినట్లు అయన చెప్పారు.

(2 వ పేజీ చూడుడు)

శారదపవార్ కాంగ్రెసు (ఐ)లో చేరతారా ?

బొంబాయి, డిసెంబర్ 10:

కాంగ్రెస్ (ఎస్) ప్రెసిడెంట్ శ్రీ శారదపవార్ కాంగ్రెస్ (ఐ) పార్టీలోకి మారడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలంకలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వీరేంగ్‌కర్ అన్నారు.

ఈ విషయంలో నిర్ణయం తీసుకోవలసింది కాంగ్రెసు (ఐ) అధిష్టాన వర్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

